

ఉప్పురగూడెంలో సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని పెదపూడి అగ్రహారం శివారు ఉప్పురగూడెం 108 బూత్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బూత్ కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు అనకాపల్లి పార్లమెంటు బీసీ విభాగం కోఆర్డినేటర్ గుర్రం నూకరాజు ప్రభుత్వ పథకాలు వివరిస్తూ నియోజవర్గం శాసనసభ్యులు కెఎస్ఎన్ఎస్ రాజు ఆశీస్సులతో 20,000 లీటర్లు వాటర్ ట్యాంకు నిర్మాణం పూర్తిచేసి ప్రతి ఇంటికి మంచినీరు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుర్రం లక్ష్మి బూత్ కన్వీనర్‌లు గుర్రం చిన్న పాపారావు, గుర్రం రామకృష్ణ, నక్క రామకృష్ణ, నక్క దొంగబాబు, గుర్రం దేముడు బాబు, సాదరబోయిన రాంబాబు పాల్గొన్నారు.

రూఫ్ టాప్ సోలార్‌పై అనుమానాలెన్నో...!

విశాలాంధ్ర - కే.కోటపాడు: మధ్యతరగతి కుటుంబాలు ఏకంగా 25 ఏళ్ల పాటు పైసా విద్యుత్ బిల్లు చెల్లించాల్సిన పనిలేదని, పీఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకం కింద ఇళ్ల కప్పులపై సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేసుకునే వారికి ఈ వెసులుబాటు కల్పిస్తుందని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు ఇస్తున్నాయి అంటూ అధికారులు ఊదరగొడుతున్నా.. అనుకున్న లక్ష్యం సాధించలేకపోతున్నారు. ఇందుకు ప్రధాన కారణం లబ్ధిదారులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయడంలో విద్యుత్ అధికారులు విఫలమవుతున్నారు. ఇప్పటికే ఇళ్లపై సోలార్ ఏర్పాటు చేసుకున్న వారిని ప్రశ్నిస్తే పెదవి విరుస్తున్నారు. ప్రభుత్వం చెప్పిన దానికి ఇక్కడ జరుగుతున్న దానికి పొంతన ఉండటం లేదని అంటున్నారు. పీఎం సూర్యఘర్ కింద 2027 మార్చి నాటికి 20 లక్షల ఇళ్లపై సోలార్ ఏర్పాటు లక్ష్యం అంటూ ప్రకటించింది. ఇప్పటివరకు ఉమ్మడి విశాఖ జిల్లాలో 2300 మంది మాత్రమే వారి ఇళ్ళపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసినట్లు సంస్థ ఎండి పృథ్వీతేజ్ ఇటీవల ప్రకటించారు. రెండు కిలోవాట్ల ప్రాజెక్టుకు రూ. 1.10 లక్షలు వ్యయం అవుతుందని ప్రభుత్వం చెబుతుంది. వాస్తవానికి ప్రముఖ కంపెనీ వెండర్లు 1.60 లక్షల కు తగ్గదని అంటున్నారు. ఇందులో కేంద్రం 60 వేల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 20వేల రాయితీ ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. వాస్తవానికి కేంద్ర సబ్సిడీ తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క నయా పైసా కూడా ఇప్పటివరకు ఇవ్వలేదు. మధ్యతరగతి వారు కేంద్ర రాయితీ పోను లక్ష పెట్టుబడి పెడితే నెలకు 240 యూనిట్లు సోలార్ ద్వారా ఉత్పత్తి అవుతుంది. అదీ ఎండ తీవ్రతను బట్టి. ఇక నెట్ మీటర్ ఏర్పాటు చేయడంతో ఎంత విద్యుత్ వినియోగిస్తున్నాం.. మనం ఎంతో ఉత్పత్తి చేస్తున్నాం అన్న విషయాలు తెలియడం లేదు. ఇక మిగులు కరెంటుకు యూనిట్కు రూ. 2.09 రూపాయలు డిస్కం ద్వారా ఇస్తామని చెబుతుంది. ఇప్పటివరకు ఏ ఒక్క లబ్ధిదారుడుకు ఇచ్చిన దాఖలాలు కనిపించలేదు. అలాగే సోలార్ ద్వారా ఇచ్చిన మిగులు విద్యుత్తుకు అతి తక్కువ ధర ఇవ్వడం, మనం వాడే విద్యుత్తుకు స్లాబులవారిగా అధిక ధరలు వసూలు చేయడంపై కూడా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటిపై సరైన సమాచారం ప్రజలకు అందించగలిగితే ప్రభుత్వం అనుకున్న లక్ష్యం సాధించగలదని పలువురు అంటున్నారు.

వేధింపులతో వివాహిత మృతి

- ఆలస్యంగా వెలుగుచూసిన వైనం

విశాలాంధ్ర - చోడవరం: మండలంలోని జి.జగన్నాథపురం గ్రామానికి చెందిన వివాహిత కొత్తపల్లి లక్ష్మీ (34) జూన్ 26న ఇంటిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకోవడంతో, ఈనెల 2న రాత్రి కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మరణించినట్లు చోడవరం పోలీసులు తెలిపారు. దీనిపై పోలీసులు అందించిన వివరాలు ప్రకారం మృతురాలు అయిన కొత్తపల్లి లక్ష్మీకి చోడవరం మండలం జి.జగన్నాథపురం గ్రామస్థుడు అయిన కొత్తపల్లి చిరంజీవితో 2018వ సంవత్సరంలో వివాహం అయి, వీరికి ఒక బాబు ఉన్నాడు. మృతురాలి భర్త త్రాగుడుకు బానిస అయి, మృతురాలిని తన కన్నవారి ఇంటి నుండి డబ్బులు తెమ్మని తరచూ వేధిస్తున్నట్లు, అతనితో పాటు అత్త, ఆడ పడుచు, మరిది కలసి వేధించడం వలన మృతురాలు జూన్ 26న తన ఇంటిలో ఉన్న సీలింగ్ ఫ్యానుకు ఉరి వేసుకొని కొన ఊపిరితో ఉండగా, కుటుంబ సభ్యులు, స్థానికులు చూసి వెంటనే ఆమెను క్రిందకు దించి ఆసుపత్రికి తరలించగా, అప్పటి నుండి ఆమె కె.జి.హెచ్‌లో చికిత్స పొందుతూ, ఈ నెల 02న రాత్రి చనిపోవడంతో, మృతురాలి అక్క అయిన పిల్లి దేవుడమ్మ ఇచ్చిన రిపోర్టుపై చోడవరం పోలీస్ వారు కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. దీనిపై నిందితులు అయిన ఏ 1 కొత్తపల్లి చిరంజీవి, ఏ 2 కొత్తపల్లి నాగమణిలను శనివారం జి.జగన్నాథపురం గ్రామంలో దర్యాప్తు అధికారి అయిన అనకాపల్లి డిఎస్పీ శ్రావణి అరెస్టు చేసి నిందితులను రిమాండుకు పంపించినట్లు తెలియజేశారు.

జెడ్.చింతువాలో సుపరిపాలనపై తొలి అడుగు

విశాలాంధ్ర-రాంబిల్లి: పండగ వాతావరణంలో ప్రారంభమైన ఇంటింటికీ 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం మండలంలో జెడ్.చింతువా గ్రామంలో ఆదివారం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కూటమి ప్రభుత్వ పాలనను ప్రజలకు ప్రత్యక్షంగా వివరించే దిశగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గ్రామ టిడిపి అధ్యక్షులు చెల్లూరి అమ్మోరు (ఆనంద్) అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో అమలైన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. 'సూపర్ 6' హామీల అమలు, కీలక పథకాలు, ప్రాజెక్టుల పురోగతి, చేసిన అభివృద్ధి తదితర అంశాలపై కరపత్రాలు పంపిణీ చేసి, వారి నుంచి అభిప్రాయాలు సేకరించారు. గత ఏడాది చేసిన పనులను ప్రజల ముందుంచటంతో పాటు చేయబోతున్న మంచిపై అవగాహన కల్పించారు.

భక్తులతో ఆలయాలు కిటకిట

విశాలాంధ్ర - యస్.రాయవరం: ఆషాడ మాసం తొలి ఏకాదశి కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఎస్.రాయవరం వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలను చేశారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

స్మార్ట్ మీటర్లు బిగించడం తక్షణమే ఆపాలి

సీపీఐ నేత రెడ్డిపల్లి అప్పలరాజు

విశాలాంధ్ర - చోడవరం: విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడం తక్షణమే ఆపాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఐ నేత రెడ్డిపల్లి ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఆదాని కంపెనీతో చేసుకున్న ఒప్పందాన్ని వెనక్కి తీసుకోవాలని, విద్యుత్ ఛార్జీలని రద్దు చేయాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం నిలుపుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆదాని కంపెనీ అగ్రిమెంట్ వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేసి, ఇప్పుడు అధికారం లోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తో చేతులు కలిపి అదాని కంపెనీ అనుమతులు మంజూరు చేస్తూ స్మార్ట్ మీటర్లు బిగించడం ఎంతవరకు సమంజసంగా ఉందని ప్రశ్నించారు. అధికార కూటమి ప్రభుత్వ సీఎం స్మార్ట్ మీటర్లు బిగించడం నిలుపుదల చేయాలని, ఆధాని కంపెనీతో ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని విద్యుత్ చార్జీలు తగ్గించాలని, లేని పక్షంలో రానున్న కాలంలో ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే పరిస్థితి త్వరలో ఉందని అన్నారు.

రాజీ మార్గానికి సరైన మార్గం "లోకదాలత్"

విశాలాంధ్ర - అనకాపల్లి: రాజీమార్గమే సరైన మార్గమని దీనివలన డబ్బు, కాలం, వృధా కాదని ఇది ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జి వి. నరేష్ తెలిపారు. స్థానిక జిల్లా కోర్టులో జరిగిన నేషనల్ లోక్‌అదాలత్‌లో జిల్లా జడ్జి సమక్షంలో ఎం.వి ఓపీలు 33, ఈపిలు 3, సిఆర్ఎల్ ఏపీలు 1, పిఎల్‌సిఎస్‌లు 5, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పి.నాగేశ్వరరావు సమక్షంలో ఓఎస్‌లు 1, ఈపిలు 8, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ జి.రామకృష్ణ సమక్షంలో ఎఫ్‌డిపిలు 1, ఓఎస్‌లు 1, ఈపిలు 1, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ జి.ధర్మారావు సమక్షంలో ఓఎస్-3, ఎఫ్‌డిపిలు 1, ఈపిలు 2, 1వ అదనపు జూనియర్ సివిల్ , క్రిమినల్ జడ్జ్ ఏ.రమేష్ సమక్షంలో సిసిలు 68, ఎస్‌టిసిలు 528, ఎస్‌టిసి ఎన్ఐ యాక్ట్‌లు 7, ఓఎస్‌లు 3, ఎస్‌టిసి(ఎఫ్ ఎ)లు 1, ఎంసిలు 2, 2వ అదనపు జూనియర్ సివిల్ అండ్ క్రిమినల్ జడ్జ్ బి.వి.విజయలక్ష్మి సమక్షంలో సీసీలు 27, ఎస్‌టిసి ఎన్ఐ యాక్ట్ -1, 3వ అదనపు జూనియర్ సివిల్ అండ్ క్రిమినల్ జడ్జ్ నిఖిత సెంగర్ సమక్షంలో సిసిలు 47, ఓఎస్(టి)లు 2, ఎస్‌టిసిలు 352, 2వ క్లాస్ మేజిస్ట్రేట్స్ కోర్ట్‌లో ఎస్‌టిటిఎస్-356, అనకాపల్లి 7 కోర్టులలో మొత్తం1,450 కేసులు పరిష్కారం చేసినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. ఈ కేసులు ద్వారా రికవరీ అయిన 4 కోట్ల 78 లక్షల 22 వేలు కక్షిదారులకు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిల్లా హర శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ సెక్రటరీ బి.వెంకటరావు న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

97 పెంపుడు కుక్కలకు రాబిస్ టీకాలు

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని అన్ని పశు వైద్య కేంద్రాలలో ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి 97 పెంపుడు కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కె.ఉషాకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెంపుడు జంతువుల నుండి మానవులకు సంక్రమించే అతి భయంకరమైన రేబిస్ వ్యాధి నిరోధానికి ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా పెంపుడు కుక్కల యజమానులకు అవగాహన కల్పించి వారి కుక్కలకు టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలోని సబ్బవరం, అంతకాపల్లి, గుల్లేపల్లి, ఆరిపాక పశు వైద్యశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించి కుక్కలకు వ్యాధినిరోధక టీకాలు ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు, దళిత జనోద్ధారకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి పాయకరావుపేటలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి గంపల చినరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరుగుల రమేష్, ఎంఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జి సలికే గోవిందరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు తుమ్మలపల్లి మహేష్, సలికే అచ్చిరాజు, కాపారపు సత్తిబాబు, మసురపు నూకరాజు, తుమ్మలపల్లి సూర్యరావు తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్

విశాలాంధ్ర - చీడికాడ: ప్రపంచ జోనోసిస్ దినోత్సవం సందర్భంగా మండలంలోని జైతవరం గ్రామంలోపశు సంవర్ధక సహాయకులు మోర్తా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 20 పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేశారు. సంక్రమిత వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి యాజమానులకి అవగాహన కల్పించారు. పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. పెంపుడు జంతువుల నుంచి ఎటువంటి వ్యాధులు రాకుండా టికాలు ప్రతి సంవత్సరం వేయించాలని అయన అన్నారు.

స్పందన చేయూత ఫౌండేషన్ సేవలు భేష్

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని గుడివాడ లింగరాజుపాలెం గ్రామాల్లో స్పందన చేయూత ఫౌండేషన్ విశాఖపట్నం వారు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం గుడివాడ గ్రామంలో సాయి కృప నిత్య అన్నదానం పేరుతో వృద్ధులకు, వికలాంగులకు ఆశ్రమం ఇస్తున్న సేవకురాలు సాగిరాజు లక్ష్మి ఘనంగా సత్కరించారు. కొత్త పోలవరంలో కొద్ది రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్న పెరుమాళ్ళ నూకరత్నంకు వైద్య సహాయం కొరకు 8వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. లింగరాజుపాలెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 40 మందికి ట్యుటోరియల్ కేంద్రంను హెల్పింగ్ హార్ట్ సంస్థ సహకారంతో అల్లంరాజు సుబ్రహ్మణ్యం (అమెరికా) వారి ఆర్థిక సహాయంతో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. నర్సీపట్నం అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో 600 మంది విద్యార్థులకు ఈ కేంద్రాల ద్వారా విద్య చెప్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఫౌండేషన్ చైర్మన్ ఈపూరి బుచ్చిరాజు, ఈపూరి సీతారామరాజు, కార్యదర్శి ఆనంద్, మాజీ సర్పంచ్ ఎన్.వెంకటరాజు, దండు గోపాలకృష్ణ రాజు, గణపతిరాజు, సాంబమూర్తి రాజు, నారాయణ మూర్తి రాజు, బి.వి.ఆర్.రాజు, కలిదండి సుబ్బరాజు, లత కొవ్వూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని

తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు కోరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు ఆధ్వర్యంలో పాయకరావుపేట పట్టణ బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జ్ లు, కుటుంబ సాధికార సభ్యులతో సమావేశం నిర్వహించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పై ప్రతి ఇంటికి వెళ్లి పరిపాలన విధానాలు వివరించి, వారి యొక్క సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, పెదిరెడ్డి శ్రీను, మలిపెద్ది వెంకటరమణ, చింతకాయల రాంబాబు, మల్లపురెడ్డి రమాకుమారి, జూరెడ్డి ప్రసాద్, వల్లా విలియం కేరి, కట్టా శ్రీను, కశింకోట సత్తిబాబు, లెక్కల గోవిందు, గొల్లపల్లి నాగు, రాజాన ఆది, చిరుకూరి పేర్రాజు, ముంజులూరి దుర్గాప్రసాద్, సూర సుబ్రహ్మణ్యం, దువ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అరట్లకోటలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి మండలంలోని అరట్లకోట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కుందూరు కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులగపూరి అప్పలనర్స, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టా శ్రీను, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మల గణేష్, మలకా దేవుళ్ళు, మొయ్యేటి వీరబ్బాయి, గంపల గణేష్ , ఆరుగుల రాజు, నందిక రవి, రాజు, మొయ్యేటి వీరన్న, మొయ్యేటి పోమయ్య, మొయ్యేటి శాంతారావు, నందిక నూకరాజు, మొయ్యేటి నాని, అప్పారావు, కుందూరు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం ఎమ్మెల్యే రాజుని కలిసిన శాప్ డైరెక్టర్

విశాలాంధ్ర - సబ్బవరం: స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) డైరెక్టర్గా నూతనంగా ఎన్నికైన పిబివిఎస్ ఎన్ రాజు (బుచ్చిరాజు) చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు ని ఆయన స్వగృహానికి వెళ్లి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కే.ఎస్.ఎన్. రాజు కు పుష్పగుచ్చం ఇచ్చి దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ గండి దేముడు బాబు, సబ్బవరం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కోరాడ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో "వసూల్ రాజాలు"

విశాలాంధ్ర - చోడవరం: ప్రభుత్వ ఆసుపత్రి (సి.హెచ్.సి)కి నిత్యం వివిధ సమస్యలు, రోగాలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కోసం వచ్చే వారి నుండి పెద్ద మొత్తంలో పైసలు వసూలు చేస్తున్నారని రోగులు వారి బంధువులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం స్త్రీ వైద్యులు రాకతో వైద్య సిబ్బందిలో వసూల్ రాజాలు ఎక్కువయ్యారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. కు.ని. ఆపరేషన్లు, ట్యూబెక్టమి / వేసక్టమిలకు రూ.3,000లకు పైగా డబ్బులు వసూలు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఆసుపత్రి (సి.హెచ్.సి) వైద్యాధికారులకు తెలిసినా, ఏమీ పట్టనట్లు నటించడంతో ప్రభుత్వ ఆసుపత్రి పనితీరు, పర్యవేక్షణపై పలు అనుమానాలు కలుగుతున్నాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. తక్షణమే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి పనితీరుపై పర్యవేక్షణ జరిపి, వసూల్ రాజాలను అరికట్టి, మెరుగైన వైద్యం అందించాలని కుక్క కాటు, పాము కాటు తదితర అత్యవసర ఆపత్కాలంలో అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మహిళ ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

కుప్పలు తెప్పలుగా నకిలీ మద్యం తయారీ బాటిల్స్

- బయట పడేసిన కల్తీ వ్యాపారులు

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండలంలో ఎక్కడ చూసినా కుప్పల తెప్పలుగా రిక్టిఫైడ్ స్పిరిట్ బాటిల్స్ దర్శనమిస్తున్నాయి. ఇటీవల జరిగిన అధికారుల దాడుల్లో నకిలీ మద్యం తయారీ గుట్టు రట్టైన సంగతి తెలిసిందే. దీంతో 180 ఎంఎల్ పరిమాణం కలిగిన ఈ బాటిల్స్‌ను మద్యం కల్తీకి వినియోగించారన్నది బయటపడింది. అయితే మద్యం తయారీ దారులు స్టాక్ పాయింట్లలో ఉన్న ఖాళీ బాటిళ్లను గుట్టు చప్పుడు కాకుండా నాయుడుపాలెం పంచాయతీలో పడేసారు. బండారుపాలెం నుంచి గంగునాయుడుపాలెం వెళ్లే మార్గంలో సిసి రోడ్డు పక్కన తుప్పల్లో వేలాది బాటిళ్లు పడేసి ఉన్నట్లు స్థానికులు ఆదివారం గుర్తించారు. దీంతో పరవాడలోనే కాకుండా వాడచీపురుపల్లి ప్రాంతంలో కూడా నకిలీ మద్యం తయారీ కేంద్రాలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్పిరిట్ తో తయారు చేసిన నకిలీ మద్యాన్ని ఇక్కడే కాకుండా అచ్యుతాపురం మండలం నునపర్తి గ్రామంలో గల బెల్ట్ షాపులకు కూడా సరఫరా అయినట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్ళుగా మొత్తంగా కల్తీ మద్యం కోట్లలో వ్యాపారం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే 180 ఎం.ఎల్ పరిమాణం కలిగిన ఈ బాటిళ్లను మద్యం కల్తీకి వినియోగించారన్నది ఎక్సైజ్ దాచేసిన తా(దా)గని సత్యం. ఖాళీ బాటిల్ తెచ్చి రెక్టిఫైడ్ స్పిరిట్ నింపి నకిలీ బ్రాండ్ల ద్వారా ప్రజారోగ్యాన్ని కొల్లగొట్టారు అన్నది దాచేసిన దాగదు. బెల్ట్ షాపుల ద్వారా ఈ దందా లిక్కర్ డాన్ ప్రసాదం అనుచరుడు, ఓ నాయకుడు అండదండలతో సాగించారన్నది ఎక్సైజ్ ఎరగని సత్యం కాబోదు. మండల కేంద్రమైన పరవాడలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు రెక్టిఫైడ్ స్పిరిట్ సప్లయర్ నుంచి అందిన సమాచారం మేరకు తూ తూ మంత్రంగా దాడులు చేసి ఒకర్ని అరెస్ట్ చేశారు, ఇద్దరినీ అనుమానితులుగా పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా పరవాడ మండల ప్రజారోగ్యాన్ని కబలించిన మద్యం మాఫియాను పాతిక లక్షల ప్రసాదంతో పక్కకు తప్పించినట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ మొత్తం వ్యవహారాన్ని ఎక్సైజ్ లో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి నడిపినట్టు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. మండల ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కూడబెట్టిన అక్రమ ఆస్తులను పోలీసులు గుర్తించినప్పటికీ కనీస చర్యలు చేపట్టకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది. మరో పక్క పేదలు కల్తీ మద్యం తాగి కాలేయ వ్యాధులతో బాధపడుతున్నారు. ఈ నకిలీ దందా బయటపడడంతో వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్లు మొదలయ్యాయి. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి కాలేయ వ్యాధులతో బాధపడుతున్న వారికి నష్టపరిహారం చెల్లించాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి. కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాలు సడలిపోకుండా ఉండాలంటే ఆరేళ్లుగా అక్రమ లిక్కర్ వ్యాపారం సాగించిన వారిని అరెస్ట్ చేసి అక్రమ మద్యం వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులను ప్రజాపరం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి

విశాలాంధ్ర - అనకాపల్లి: స్థానిక పట్టణంలో చోడవరం బస్టాప్ దగ్గర డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 40వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఎమ్మెస్ పి అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి కొల్లి చిన్న అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎమ్మార్పీస్ అనకాపల్లి జిల్లా ఇన్చార్జి పోచపల్లి వెంకట్రావు మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ. డాక్టర్ బాబు జగజీవన్ రామ్ ఈ దేశానికి ఉప ప్రధానిగా చేసి బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిగా నిలిచారని కొనియాడారు అయన ఏబై సంవత్సరాల సుదీర్ఘ జీవితములో రాజకీయకం గా అనేక పదవుల నిర్వహించి మన జాతికి మంచి పేరు తెచ్చిన మకుటం లేని మహారాజని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు కోటపాడు సభ రిజిస్టర్ బంగారు వెంకటేశ్వరరావు , అనకాపల్లి జిల్లా ఎంఎస్పి వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టుమూరు మంగరాజు , అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకినాడ కనకేశ్వరరావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బొట్టా చిన్ని యాదవ్ , ఎమ్మార్పీఎస్ నాయకుడు మారెడిపూడి ఈశ్వర్ రావు ఎమ్మార్పీస్ నాయకుడు చెవిటి కమల చంటి, చేవ్వేటి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు

చోడవరం: స్థానిక ఇందిరా కాలనీలో ఆదివారం స్వర్గీయ డాక్టర్ బాబు జగజీవన్ రావ్ 40వ వర్ధంతి వేడుకలను మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల్లి వెంకటరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు

కొత్తల ఈశ్వరరావు డాక్టర్ బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దివంగత నేత ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు డాక్టర్ బాబు జగజీవన్ రావు రైల్వే, కార్మికశాఖ, తంతి తపాల, వ్యవసాయ శాఖ, రక్షణ శాఖ మంత్రిగా పలు ఉన్నత పదవులు అలంకరించారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూర్తా శ్రీనివాసరావు, ఇందిరా కాలనీ మహిళలు, యువతీ యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అంతకాపల్లిలో రజనీ కళ్యాణం సినీ సందడి

విశాలాంధ్ర- సబ్బవరం: మండలంలోని అంతకాపల్లి గ్రామంలో 'రజనీ కళ్యాణం' సినీ సందడి ఆదివారం నెలకొంది. ఇటీవల మండలంలోని ప్రారంభించిన రజిని కళ్యాణం సినిమా మొదటి షెడ్యూల్పూర్తి చేసువడంతో రెండవ షెడ్యూల్ ను మాజీ టిడిపి మండల అధ్యక్షులు మిడతాడ మహాలక్ష్మి నాయుడు క్లాఫ్ కొట్టి ప్రారంభించారు. అలాగే అనకాపల్లి పార్లమెంటు టిడిపి కార్యదర్శి పల్ల తాతారావు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా రజనీకల్యాణం సినిమా డైరెక్టర్ రజనీ కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆకట్టుకునే విధంగా రజనీకల్యాణం సినిమాను చిత్రీకరించినట్లు ఆయన తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా సినిమా షూటింగ్ కు కొంత అంతరాయం ఏర్పడిందన్నారు. అయితే 15 రోజుల్లో ఈ సినిమాను పూర్తి చేసి ప్రేక్షకులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సినిమా షూటింగ్ ను గ్రామీణ ప్రాంత యువకులు, మహిళలు అభిమానులు,భారీ సంఖ్యలో పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో గెడ్డం రమణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో మంత్రి కొలుసు పార్థసారథి పర్యటన

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గృహనిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన ఉదయం 8.50 గంటలకు విశాఖపట్నం ఎయిర్పోర్ట్ చేరుకొని, నోవాటెల్ హోటల్లో స్వల్ప విశ్రాంతి తీసుకుంటారు.

అనంతరం, ఉదయం 11.00 గంటలకు మాడుగులకు చేరుకొని అక్కడ టి.టి.డి కళ్యాణ మండపంలో నిర్వహించనున్న డిసిసిబి రుణాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తితో కలిసి పాల్గొంటారు. మధ్యాహ్న భోజనానంతరం, 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు, చోడవరం మండలం సత్యవరం గ్రామంలో జరుగనున్న "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలను అవగాహన కల్పించనున్నట్లు సమాచారం. అనంతరం, మంత్రి రాత్రికి విశాఖపట్నం తిరిగి చేరుకుంటారు.

శ్రీ జగన్నాధుని తిరుగు రథయాత్ర ప్రారంభించిన రామ్‌కి

విశాలాంధ్ర - అనకాపల్లి: శ్రీ జగన్నాథ స్వామి తిరుగు రథయాత్ర సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీమరిశెట్టి రామ్‌కి స్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి రథయాత్రను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం స్వామివారి ఉత్సవాన్ని ఎంత ఘనంగా నిర్వహించడానికి సహకరించిన అనకాపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకి, గౌరవ పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్‌కి, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణకి ధన్యవాదాలు తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ, సంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ దాడి బుజ్జి, డైరెక్టర్లు ఈవో అర్చకులు పాల్గొని స్వాగతం పలికారు. గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, నూకాంబిక దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను, ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ ఆళ్ల రామచంద్రరావు, జనసేన పార్టీ నాయకులు మంగ ఈశ్వర్, గవర్ కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరు హరి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రానికి అప్పులే తప్ప అభివృద్ధి జరగలేదు

విశాలాంధ్ర-మునగపాక:వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అప్పులే తప్ప అభివృద్ధి జరగలేదని ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు.మండలంలో ఓంపోలు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరావు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రగడ మాట్లాడుతూ అప్పుల ఊబిలో కూరుకపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు నాయుడు వివిధ బహుళ జాతి కంపెనీలతో రాష్ట్రానికి పెట్టుబడును తీసుకువస్తున్నారని ప్రజలకు వివరించారు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు.ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ లో రాష్ట్రంలోనే ప్రతి గృహిణికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించామన్నారు. ఈ ఏడాది కాలంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి పాలనకు సంబంధించి కరపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ,గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ దొక్కా నాగభూషణం,జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు,టీడీపీ మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, క్లస్టర్ ఇన్చార్జి ఉల్లింగల గోవిందు,గ్రామ శాఖ అధ్యక్షులు రౌతు నాగప్పారావు,పాలివిని అప్పారావు, ఉల్లింగల సంతోష్,ఉల్లింగల సత్తిబాబు,గోన్నా వత్తుల అచ్యుతరావు,తెరపల్లి ఈశ్వరరావు,చెక్క అప్పారావు పాల్గొన్నారు.

అర్హులైన వారికి ప్యాకేజ్ ఇవ్వాలి

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో అమలాపురం పంచాయతీ,పాటిమీద గ్రామంలో గల ఇల్లులను వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు సేకరిస్తున్నారు, ఇక్కడ ఇల్లు లు కోల్పోతున్న కుటుంబాలలో అర్హత కలిగిన వారు కి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లిస్ట్ లో పేర్లు లేకుండా అధికారులు నిర్వాసితులు కు అన్యాయం చేస్తున్నారు, నిర్వాసితుల కుటుంబాలలో యజమాని పేరు మీద కోల్పోతున్న ఇంటి కి నష్టపరిహారం చెల్లించి వారు కుటుంబం లో గల అర్హత కలిగిన మనవళ్లుకు, మనవరాళ్ల కు ప్యాకేజీ రాదు అని అధికారులు ఎండార్స్మెంట్ లు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ లు ప్రశ్నించారు. 2013 భూ సేకరణ చట్టం లో కుటుంబ అనే నిర్వచనం ప్రకారం నివాసం కోల్పోతున్న కుటుంబాలలో పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరినీ బాధితులుగా గుర్తించి ప్యాకేజీ ఇవ్వాలని చాలా స్పష్టంగా పొంది పర్చారని, అయినా ఇక్కడ అధికారులు 2013 భూసేకరణ చట్టాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, చట్టాన్ని ధిక్కరించి నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా ప్రసాద్, నానాజీ, కుమార్, బాబ్జీ, చిన్ని వారు ప్రసాద్,రామ గణేష్,హేమలత,చిన్నమ్మలు తదితరులు పాల్గొన్నారు

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో అన్న సమారాధన

విశాలాంధ్ర - చోడవరం: స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీవారి అక్షయ పాత్ర అన్నసమారాధన సేవా సొసైటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన జరిపినట్లు ఆలయ చైర్మన్ వింజమూరి శంకర్ తెలియజేశారు. ప్రతినెలా మొదటి ఆదివారం జరిగే అన్నసమారాధన జరిపినట్లు తెలిపారు. తొలి ఏకాశి పర్వదినం కారణంగా స్వామికి ప్రత్యేక

అభిషేకములు నిర్వహించామన్నారు. సుమారు 500 మందికి పైగా భక్తులకు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని అన్న ప్రసాదం వితరణ చేసామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ ట్రస్ట్ ప్రెసిడెంట్ తాడి పనసరెడ్డి, జలుమూరి కాశీరాజు, దేవరపల్లి వెంకట అప్పారావు, వార్డ్ మెంబర్ టి.శ్రీను, పప్పు శ్రీను, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, శ్రీవారి సేవకులు, మహిళమండలి సభ్యులు, సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్నాథస్వామి రథయాత్ర

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మత్స్యకార గ్రామమైన పూడిమడక సముద్ర తీరంలో కొలువైయున్న శ్రీ శ్రీ జగన్నాథస్వామి రథయాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జగన్నాథ స్వామిని దర్శించుకొని కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు . జగన్నాథ , బలదేవ , సుభద్రదేవి ఆశీనులై ఉన్న రథాన్ని భక్తులు జగన్నాథ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంతోషంతో లాగుతూ ఊరేగించారు . జగన్నాథస్వామి రథం ఊరేగేటప్పుడు రథచక్రాలపై భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు . పూడిమడకలోని నాలుగు గ్రామాలుతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో జగన్నాథ స్వామిని దర్శించుకుని , ప్రసాదాలను స్వీకరించి రథయాత్రను తిలకించారు.

పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై ద్వారా బీమా రక్షణ

తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనం
ఏపివై ద్వారా వృద్యాప్యంలో పింఛన్ సదుపాయం
జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాల ద్వారా ప్రతీఒక్కరూ జీవిత బీమా పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. అతి తక్కువ ప్రీమియంతోనే ఎక్కువ రక్షణ పొందవచ్చునని ఆయన సూచించారు. ఈ పథకాలకు సంబంధించిన వివరాలను ఒక ప్రకటనలో కలెక్టర్ తెలిపారు. ప్రతీఒక్కరికీ అవగాహన కల్పించడం ద్వారా వీలైనంత ఎక్కువమందికి బీమా సదుపాయం కల్పించేందుకు కృషి చేయాలని జిల్లా లీడ్‌బ్యాంకును, వివిధ బ్యాంకు శాఖలను, ప్రభుత్వ శాఖలను కలెక్టర్ ఆదేశించారు. దీనిపై సచివాలయ స్థాయిలో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. సామాన్య కుటుంబాలకు నామమాత్రపు ప్రీమియంతోనే ఈ బీమా పథకాలు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని ప్రకటనలో తెలిపారు. అలేగా వృద్యాప్యంలో పింఛన్ పొందేందుకు అటల్ పెన్షన్ యోజన పథకం అందుబాటులో ఉందని వివరించారు. అలాగే ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన క్రింద కనీస నిల్వతో బ్యాంకులో ఖాతాను తెరవడం ద్వారా బీమాతోపాటు వివిధ ప్రయోజనాలను పొందే అవకాశం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జనసురక్ష పథకాల ద్వారా భద్రత లేని లక్షలాదిమంది పౌరులకు రక్షణ కల్పించడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హత ఉన్నవారంతా ఈ పథకాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు.

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్‌బివై)

ఈ పథకం క్రింద రక్షణ పొందడానికి సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లించాలి. వయసు 18-70 ఏళ్ల మధ్య ఉన్నభారతీయ పౌరులు ఎవరైనా ఈ పథకం క్రింద బీమా పొందవచ్చు. బీమా పొందినవారు మరణించినా, శాశ్వతంగా పూర్తి అంగవైలక్యం సంభవించినా రూ.2లక్షలు, పాక్షిక అంగవైలక్యం పొందిన పక్షంలో రూ.లక్ష పరిహారాన్ని పొందవచ్చు.

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై)

ఈ పథకం క్రింద బీమా పొందడానికి ఏడాదికి రూ.436 చెల్లించాలి. వయసు 18-50 ఏళ్ల మధ్య ఉన్న భారతీయ పౌరులు ఎవరైనా ఈ బీమా పొందవచ్చు. ఈ బీమా రక్షణ పొందినవారు ప్రమాదవశాత్తూ లేదా సాధారణ మరణం సంభవించినా పరిహారం క్రింద రూ.2లక్షలు లభిస్తుంది.

అటల్ పెన్షన్ యోజన (ఏపివై) :-

సామాన్య పౌరులు సైతం 60 సంవత్సరాల వయస్సు తరువాత నెలకు రూ.1000 నుంచి రూ.5,000 వరకు పింఛన్ పొందే అవకాశాన్ని ఈ పథకం కల్పిస్తోంది. చందాదారుడు మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి సైతం అదే మొత్తం పింఛన్ క్రింద అందుతుంది. ఒకవేళ ఇద్దరూ మరణించిన పక్షంలో వారి నామినీకి 60 సంవత్సరాల వయసు వరకు సేకరించిన పెన్షన్ అందుకుంటారు. వయసు 18-40 ఏళ్ల మధ్యనున్న భారతీయ పౌరులు ఈ పథకంలో చేరవచ్చు.

ఎమ్మెల్యే అంటే ప్రతి గుండెల్లో మేదిలే పేరు కోళ్ల

విశాలాంధ్ర వేపాడ: శృంగవరపుకోట నియోజకవర్గంలో కోళ్ల కుటుంబం అంటే ఒక ప్రత్యేకమైన గుర్తింపు. పైగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అంటే మరి ఆప్యాయత అనురాగాలతో కూడిన బంధాలు అనుబంధాలతో మెలిగే వ్యక్తిగా మరీ గుర్తింపు ఉంటుంది.ఏ గ్రామంలోకి వెళ్లిన ఏ వీధిలోకి వెళ్ళిన ఎమ్మెల్యే వచ్చారంటే ప్రతి ఒక్కరి మదిలో మెలిగే పేరు కోళ్ళ లలిత కుమారేనని చెప్పక తప్పదు. మండలంలోని పాటూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఓ వికలాంగు బాలిక ఎమ్మెల్యేని చూడగానే ఆ బాలిక ఆనందానికి అవధులు లేకుండా పోయింది.ఆ ఇంటికి ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి వస్తున్నారన్న విషయం తెలియగానే రెండు కాళ్లు పనిచేయకపోయినా ఆ బాలిక వీధి గుమ్మానికి వచ్చి ఎమ్మెల్యేని చూసి పొంగిపోయి ఆనందంతో పరవశించింది.అలాగే ఆ బాలిక ఆప్యాయత ఆనందానికి ఎమ్మెల్యే కూడా అంతే ఆనందంతో అక్కున చేర్చుకొని అమ్మ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీన పింఛను నీ దగ్గరకు పంపిస్తున్నారని సమయానికి నీకు అందుతుందా లేదా అని అడగగానే జై చంద్రబాబు నాయుడు, జై పవన్ కళ్యాణ్, జై ఎమ్మెల్యే లలిత కుమారి అంటూ ఆనందంతో పరవశించి పోయి ప్రతినెల 1వ తేదీన ఉదయాన్నే నా గడపకు వచ్చిఇస్తున్నారమ్మా అని బదులిచ్చింది.అలాగే ఎంత పింఛన్ ఇస్తున్నారు అని అడగగా రూ.15వేలు పింఛను అందిస్తున్నారని చెప్పింది. అలాగే కరపత్రం చూపించి ఇందులో చంద్రబాబు నాయుడు ఎవరని ఆ వికలాంగు బాలికను అడుగుగా టక్కున చంద్రబాబు ఫోటోపై వేలు పెట్టి చూపించండంతో ఆ కార్యక్రమానికి వచ్చిన ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉప్పొంగి పోయారు. ఎమ్మెల్యే లలిత కుమారి కూడా రాష్ట్రంలో ముఖ్యమంత్రి అంటే గుర్తుకొచ్చేది నారా చంద్రబాబునాయుడని రాష్ట్రంలో తెలుగు దేశం కుటుంబ సభ్యుల ప్రతి మదిలో మెలిగే పేరు చంద్రబాబని కొనియాడారు.

వ్యక్తి అనుమానస్పద మృతి

విశాలాంధ్ర - కొత్తవలస : కొత్తవలస మేజరు పంచాయితీ శివారు ఉమాదేవికాలనీ వద్ద ఓవ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతిచెందిన ఘటన ఆదివారం వెలుగుచూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... జోడుమెరక గ్రామానికి చెందిన గంగవరపు గౌరిసత్య వరప్రసాద్ అనే వ్యక్తి ఉమాదేవి కాలనీ శివారులోని మామిడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో కొత్తవలస సిఐ షణ్ముఖరావు ఘటనస్థలాన్ని సందర్శించారు. స్థానికులు, మృతుని కుటుంభ సభ్యులతో మాట్లాడి పలు అంశాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా సిఐ మీడియాతో మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. హత్యా, ఆత్మహత్య అనే అంశాలపై తదుపరి విచారణలో వాస్తవాలు తెలుస్తాయని, ప్రస్తుతం అనుమానస్పద మృతిగా కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

ఉపాధి పనులపై గ్రామాల్లో అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - కొత్తవలస : కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధిలో గల సచివాలయం - 5 చీపురువలస గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనులు వినియోగం, వేతనాదారుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా సోషల్ ఆడిట్ ఐఈసి టీమ్ (ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్) ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పిఆర్ఏ పటం ద్వారా, గ్రామసభ ద్వారా అవగాహనా కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, మాజీ సర్పంచ్ కొరుపోలు అప్పారావు మాజీ ఎంపీటీసీ యల్లపు సూరిబాబు, నాయకులు బంగారు రమేష్, అన్నంరెడ్డి వెంకట రమణ, నక్కరాజు చినరాము, పొలమరశెట్టి గంగరాజు, కొత్తవలస మండలం ఈఓపిఆర్డి ఎం.శ్రీదేవి, కొత్తవలస పంచాయతి కార్యదర్శి శైలజ, ఉపాధి హామీ ఏపిఓ వై.జనార్ధనరావు, ఈసీ జి.కేశవ, కొత్తవలస ఫీల్డ్ అసిస్టెంట్ బి.భాస్కర్, మేట్ సన్యాసమ్మ, స్టేట్ సోషల్ ఆడిట్ ఐఈసి టీం ఎస్ఆర్పిలు ఎం.గోవింద, బి.దాసు, డి.రాజేంద్ర, డిఆర్పిలు వై.శ్రీను, ఏ. సురేష్, టీ.సింహాచలం, డి.శ్రీరామ్మూర్తి, ఆర్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

9న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - విజయనగరం రూరల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, ప్రజా,రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జూలై 9 న చేపట్టిన జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక, రైతు, ప్రజా,స్వతంత్ర ఫెడరేషన్లు ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు, ఎంజీ రోడ్డు, గంటస్తంభం, కన్యకపరమేశ్వరి జంక్షన్ , ఎన్ సి ఎస్, రైల్వే స్టేషన్ మీదుగా ఆర్టీసీ కాంప్లెక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నీ సి ఐ టి యు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరామమ్మ జెండా ఊపి ప్రారంబించారు.అనంతరం సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేష్, ఐ ఎన్ టి యు సి నాయకులు ఏ.మధుసూదనరావు తో కలిసి ఆమె మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశంలో ఉత్పత్తి రంగాల్లో పని చేస్తున్న వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. కార్మిక,కర్షక,రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పాలన సాగిస్తున్నారన్నారు.కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్స్ తీసుకొని రావడం జరిగింది, వాటిని రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూ లు ఇవ్వాలన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కోసం జరుగుతున్న సమ్మెలో అన్ని వర్గాలు.కార్మికులు,రైతులు,కూలీలు, వివిధ పథకాల్లో పని చేస్తున్న స్కీమ్ వర్కర్ల, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ర్యాలీలో మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు యు ఎస్ రవికుమార్,సి ఐ టి యు నాయకులు ఎ.జగన్మోహనరావు, బి.రమణ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.రాము, సి హెచ్ వెంకటేష్ ఎల్ ఐ సి, మున్సిపల్ కార్మికులు, మెడికల్ రిప్స్,కార్మికులు,ఉద్యోగులు పాల్గొన్నారు.